## కేజీబీవీ హాస్టల్ నేరేడుగోము ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోకపోవడం దారుణం

-జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొర్ర చందు నాయక్



**దేవరకొండ ఆగస్టు 23 ( మహాప్రభ )**
దేవరకొండ డివిజన్ లో ని నే రేడి గొము మండలం లోని కేజీబీవీ హాస్టల్‌లో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను తలకిందులుగా ఎగురవేయడం తీవ్ర విచారకరం అనంతరం జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోర్ర చందు నాయక్ మాట్లాడుతూ.. జాతి అవమానం: మువ్వన్నెల జాతీయ పతాకం మన దేశ గౌరవానికి, సార్వభౌమాధికారానికి ప్రతీక. అలాంటి జాతీయ జెండాను బాధ్యతాయుతమైన ప్రిన్సిపాల్ తలకిందులుగా ఎగురవేసి, పతాక నియమావళిని ఉల్లంఘించడం క్షమించరాని నేరం ఈ తీవ్ర నిర్లక్ష్యంపై జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొర్ర చందు నాయక్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు డివిజనల్ రెవెన్యూ అధికారి ని కలసి అధికారికంగా వినతిపత్రం అందజేయడం జరిగింది జాతీయ జెండాను అవమానించిన ప్రిన్సిపాల్‌పై తక్షణమే విచారణ జరిపి, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే వెంటనే ఆమెను ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని జనసేన పార్టీ తరపున గట్టిగా డిమాండ్ చేస్తున్నాం ఈ ఘటనపై అధికారులు నిర్లక్ష్యం వహించి, ప్రిన్సిపాల్‌పై ఎలాంటి చర్యలు ఇప్పటివరకు తీసుకోవడం దారుణమని జనసేన పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు మరియు ధర్నాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శ్రీనివాస్ మరియు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ వనదుర్గమ్మ శరణు.. శరణు

-భక్తిశ్రద్ధలతో ఏడుపాయలకు పోటెత్తిన భక్తులు

-భక్తులతో కిటకిటలాడిన ఏడుపాయల వన దుర్గ మాత ఆలయం





**పాపన్నపేట, ఆగస్టు 23( మహా ప్రభ )**
తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరొందిన ఏడుపాయల శ్రీ వనదుర్గా మాత ఆలయం ఆదివారం భక్తజన సందోహంతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఏడుపాయలకు తరలివచ్చారు. మంజీరా నదిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయ ప్రాంగణంలోని క్యూ లైన్లలో బారులు తీరారు. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆలయానికి భక్తుల రద్దీ మరింత పెరిగింది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ మొక్కులు చెల్లించుకున్నారు. కోర్కెలు నెరవేరిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సంతానం కోసం ఎదురుచూస్తున్న పలువురు దంపతులు సంతాన గుండంలో స్నానాలు ఆచరించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాటు చేశారు. రద్దీని నియంత్రిస్తూ భక్తులు ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకునేలా చర్యలు చేపట్టారు. ఆలయ పూజారులు పార్థివ శర్మ, శంకర శర్మ భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాల్లో నిరంతరం పర్యవేక్షిస్తూ భక్తులకు భద్రత కల్పించారు.

## సీనియర్ జర్నలిస్ట్ గొల్ల రమేష్‌కు ఘన నివాళి

-గుండెపోటుతో గొల్ల రమేష్ అకాల మరణం..

-జర్నలిస్టు వర్గాల్లో విషాదం





**మనోహరాబాద్, ఆగస్టు 23. (మహాప్రభ)**
మనోహరాబాద్‌కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ గొల్ల రమేష్ రాత్రి గుండెపోటుతో అకాల మరణం చెందడంతో జర్నలిస్టు వర్గాల్లో విషాదం నెలకొంది. రమేష్ మరణ వార్త తెలుసుకున్న ఉమ్మడి తూప్రాన్-- మనోహరాబాద్ ప్రాంతానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు. సీనియర్ పాత్రికేయులు, మన కర్తవ్యం ఎడిటర్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ ఆధ్వర్యంలో రమేష్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, తీవ్ర సానుభూతిని తెలియజేశారు.మృతుని కుటుంబానికి ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఉమ్మడి తూప్రాన్ -- మనోహరాబాద్ ప్రెస్ క్లబ్ తరఫున గొల్ల రమేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, జర్నలిజం రంగానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్య క్రమంలో సీనియర్ పాత్రికేయులు ఆర్. శివశంకర్ గౌడ్, నమస్తే తెలంగాణ తూప్రాన్ డివిజన్ రిపోర్టర్ తీగుళ్ల నాగరాజు, టీవీ5 తూప్రాన్ డివిజన్ రిపోర్టర్ గైనిబైటి భాస్కర్ గౌడ్, సూర్య రిపోర్టర్ రామస్వామి, మచ్చ యాదగిరి, శివ కృష్ణ గౌడ్, పెద్దిగారి నగేష్, నవీన్, చందు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పోల్కంపల్లి శ్రీ శివాలయ పునర్నిర్మాణానికి భూమిపూజ





-రూ.50 లక్షలతో పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

**దేవరకద్ర నియోజకవర్గం , ఆగస్టు 23: మహాప్రభ** దేవరకద్ర నియోజకవర్గం మూసాపేట్ మండలం పోల్కంపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.50 లక్షల నిధులతో చేపట్టనున్న శ్రీ శివాలయ పునర్నిర్మాణ పనులకు దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. దేవాలయాల అభివృద్ధితో పాటు వాటి ప్రాచీన వైభవాన్ని పరిరక్షిస్తూ, భక్తులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ పునరుద్ధరణ, అభివృద్ధి పనులకు రూ.351 కోట్లు, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.250 కోట్లు, కురుమూర్తి స్వామి ఆలయ అభివృద్ధి పనులకు రూ.110 కోట్లు మంజూరు చేయడం ద్వారా రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయాల అభివృద్ధికి సైతం ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, పోల్కంపల్లి శ్రీ శివాలయ పునర్నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేయడం ఇందుకు నిదర్శనమని ఎమ్మెల్యే అన్నారు. ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తయిన అనంతరం భక్తులకు మరింత మెరుగైన ఆధ్యాత్మిక వాతావరణం, సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే పలు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని, నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సింగరేణి కాలనీలో ఘనంగా తీజ్ వేడుకలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన సీనియర్ నాయకులు కోర్ర చందు నాయక్



**దేవరకొండ ఆగస్టు 23 ( మహాప్రభ )**
హైదరాబాద్‌లోని సింగరేణి కాలనీలో లంబాడీ గిరిజన సోదరీమణులు అత్యంత భక్తిశ్రద్ధలు, ఉత్సాహాల మధ్య నిర్వహించిన తీజ్ పండుగ వేడుకలు ఘనంగా ముగిశాయి ఈ సంస్కృతిక వేడుకలకు జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోర్ర చందు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న గిరిజన మహిళలు, కాలనీ పెద్దలతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కోర్ర చందు నాయక్ మాట్లాడుతూ... ప్రకృతిని దైవంగా భావించి పూజించే తీజ్ పండుగ గిరిజనుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు మరియు విశిష్ట సంస్కృతికి ప్రతీక అని కొనియాడారు తరతరాలుగా వస్తున్న తమ సాంప్రదాయాలను కాపాడుకుంటూ ముందుకు సాగుతున్న గిరిజన సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారుసింగరేణి కాలనీ పరిధిలోని గిరిజనుల అభివృద్ధికి, వారి సమస్యల పరిష్కారానికి మరియు సంక్షేమానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు స్థానికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తన దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అమ్మ నేనావత్ బ్రహ్మం, జాటావత్ చరణ్ నాయక్ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో ఆల్ పార్టీ నాయకులు ఆల్ సంఘం నాయకులు మరియు గిరిజన ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అడ్వకేట్ ఝాన్సీరాణి మృతి బాధాకరం

- టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ యేకుల రాజారావు



**దేవరకొండ ఆగస్టు 23 ( మహాప్రభ )**
అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం తిప్పారెడ్డి గ్రామానికి చెందిన గోకమళ్ళ కృష్ణమ్మ శ్రీనయ్య దంపతుల కుమార్తె యువ న్యాయవాది గోకమళ్ళ ఝాన్సీ రాణి శనివారం నాడు జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయంలో తెలుసుకోని టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ యేకుల రాజారావు న్యాయవాది ఝాన్సీ రాణి మృతదేహాన్నికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటివల ఉస్మానియా యూనివర్సిటీ నుంచి న్యాయ విద్యను పూర్తి చేసి, హైదరాబాద్ హైకోర్టు సీనియర్ న్యాయవాది వద్ద జూనియర్ న్యాయవాది గా పనిచేస్తున్నారు. హైదరాబాద్ కోఠీలో ఆర్టీసీ బస్సు ఝాన్సీ రాణి ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని డీ కోట్టడంతో అక్కడికీ అక్కడే మరణించటం చాలా బాధాకరం అన్నారు. పేద కుటుంబంలో పుట్టి ఉన్నత విద్య ను అభ్యసించి, తల్లిదండ్రులకు అండగా చేతికి వచ్చిన బిడ్డ తమ కళ్ళ ముందే విగిత జీవిగా మారడంతో, తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూంటే వారిని ఓదార్చి దైర్యం చేప్పారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట అడ్వకేట్ నూనె సురేష్, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బోయిని చంద్రమోళి, కార్యదర్శి మేడ సైదులు,ఎర్ర వెంకటయ్య,చేపూరి మురళి, నూనె జనార్దన్ లు ఉన్నారు

## నూతన దంపతులకు బీఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు



**పెద్దవంగర, ఆగస్టు 23 (మహాప్రభ)**
మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పెద్దవంగర మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య బొమ్మకల్ గ్రామంలో జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులు మహేశ్వరి--సౌమ్యకేతన్లను ఆశీర్వదించారు. బొమ్మకల్ గ్రామ మాజీ సర్పంచ్ దంతాలపల్లి సుజాత--సాయిలు దంపతుల కుమార్తె మహేశ్వరి వివాహ వేడుకలో పాల్గొన్న ఈదురు ఐలయ్య దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## రామాయంపేట మున్సిపల్ సిబ్బందికి గుర్తుతెలియని వాహనం డి



**రామాయంపేట ఆగస్టు 23 మహాప్రభ**
ఈరోజు రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహిస్తుండగా మున్సిపల్ సిబ్బంది అయినా కళావతికి ఆమెను గుర్తుతెలియని కారు ఢీకొనడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్పర్సన్ గాజవాడ లావణ్య నాగరాజు గారు హుటా హుటిన ఆసుపత్రికి రావడం జరిగింది. ఈ విషయాన్ని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు గారికి తెలియజేయగా బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని రామాయంపేట హాస్పిటల్ డాక్టర్లకు చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్ గారు, కౌన్సిలర్ రంజిత్ దాటి శ్యామల స్వామి గారు, రవి, పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి స్వప్న గారు, కాంగ్రెస్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

# స్పెల్ బి జాతీయస్థాయి పోటీల్లో శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు

**-జాతీయస్థాయిలో తృతీయ బహుమతి..**





**పాపన్నపేట, ఆగస్టు 23( మహాప్రభ )**
స్పెల్ బి జాతీయ స్థాయి పరీక్షలు శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచి తృతీయ స్థాయి బహుమతిని కైవసం చేసుకున్నారు... ఆదివారం నాడు హైదరాబాదులో విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి స్పెల్ బి పోటీ పరీక్షలు నిర్వహించారు.. గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు. తెలంగాణ రాష్ట్రం తరఫున జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో ఈ. అక్షిత్. శ్రేష్టక్షర, మనోహర్ లు పాల్గొన్నారు.. వీరిలో మూడు రౌండ్ ల లో ప్రతిభ కనబరిచి శ్రేష్టక్షర తృతీయ బహుమతి సాధించింది.. మిగతా ఇద్దరు రెండు రౌండ్ లలో ప్రతిభ కనబరిచారు.. జాతీయస్థాయిలో తృతీయ బహుమతి సాధించడంతో పాఠశాల కరస్పాండెంట్ లు నిటలాక్షప్ప. సుమన్. ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా. పాఠశాల ఉపాధ్యాయ బృంద 0 వారిని అభినందించారు....

# గుంతల రోడ్డుకు తక్షణ మరమ్మతులు.. ప్రజలకు మెరుగైన రాకపోకలు.



**దేవరకద్ర: ఆగస్టు 23 మహాప్రభ**
దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు దేవరకద్ర మున్సిపాలిటీలోని 3వ వార్డులో గుంతలమయంగా ఉన్న గల్లీ రోడ్డుకు మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి చొరవతో మొరం పోసి రోడ్డును సాఫీగా చేయించారు. స్థానికుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా సమస్యను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టారు. రహదారి సౌకర్యాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా చైర్మన్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు.. పేదల జీవితాల్లో కొత్త వెలుగు

**-సొంతింటి కల సాకారమైన వేళ లబ్ధిదారుల ఆనందంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి భాగస్వామ్యం**





**దేవరకద్ర నియోజకవర్గం ఆగస్టు 23 మహా ప్రభ**
పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. కౌకుంట్ల మండలంలోని వెంకంపల్లి, రేకులంపల్లి, ఇస్రంపల్లి, పేరూరు గ్రామాల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నూతన గృహాల్లోకి అడుగుపెడుతున్న లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను బహూకరించి, వారి ఆనందంలో భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "సొంత ఇల్లు ప్రతి పేద కుటుంబం కల. ఆ కల నెరవేరిన ఈ రోజు వారి జీవితంలో ఎంతో ప్రత్యేకమైన రోజు. ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాలకు భద్రత, ఆత్మగౌరవం, భవిష్యత్తుపై భరోసా లభిస్తుంది" అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కొత్త ఇంటి గడప తొక్కిన లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల కోసం బుడగ జంగాల కాలనీవాసుల విజ్ఞప్తి



**మునుగోడు ఆగస్టు 23 మహా ప్రభ**
మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో తమకు అవకాశం దక్కలేదని బుడగ జంగాల కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల పరిస్థితిని అధికారులు, ప్రజాప్రతినిధులు సానుకూలంగా పరిశీలించి అర్హులైన వారికి ఇళ్ల కేటాయింపులో న్యాయం చేయాలని కోరుతున్నారు. "మేము కూడా మనుషులమే సార్.. మా కుటుంబాలకు కూడా ఆశలు, అవసరాలు ఉన్నాయి. మా గోడు వినండి.. మాకు న్యాయం చేయండి" అంటూ కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి : తపస్



**రామాయంపేట, ఆగస్టు 23 మహాప్రభ**
ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నిలబెట్టుకోవాలని తపస్ నాయకులు డిమాండ్ చేశారు. రామాయంపేటలోని తపస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్ల లక్ష్మణ్ అకాడమిక్ సెల్ రాష్ట్ర కో-కన్వీనర్ ,మన్నే వెంకట స్వామి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం జునా పథకం ద్వారా అందించే ఉనా చికిత్సను కేవలం వెల్‌నెస్ సెంటర్ల ద్వారా మాత్రమే పొందేందుకు అనుమతి ఇవ్వడం సరికాదన్నారు. సేవలను కూడా కార్పొరేట్ హాస్పిటల్స్ లో అనుమతించే విధంగా EHS నిబంధనల్లో మార్పులు తేవాలని కోరారు. అలాగే అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా జులా రద్దు చేసి ఉలూ విధానాన్ని అమలు చేయాలని, GO 317 బాధితులకు న్యాయం చేయాలని, పెండింగ్ DA, GPF నిధులను విడుదల చేయాలని, PRC ని వెంటనే ప్రకటించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ రామాయంపేట మండల ప్రధాన కార్యదర్శి బాజ సిద్ధిరాములు, జిల్లా ఉపాధ్యక్షులు మానేటి సంతోష్ కుమార్, మన్నె గోపాల్, ప్రవీణ్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి



**రామాయంపేట ఆగస్టు 23 మహాప్రభ**
రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని చింతల స్వామి, మణెమ్మ ముదిరాజ్ దంపతుల కుమారుడు మధు – శిరీషల వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి గారు, మాజీ ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, AMC చైర్మన్ బాదే చంద్రం తో పాటు BRS నాయకులు సుప్రభాత రావు, మద్దెల రమేష్, హాస్నొద్దీన్, రొయ్యల నవీన్, వంశీ సాగర్, మార్కు రాజు, కన్నాపురం సందీప్, రాచూరి శ్రీనివాస్, రెవేలి వినయ్ సాగర్, అల్లాడి వెంకటేష్, సంపత్, వంశీ తదితర BRS నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మన్యంకొండలో అఖండ విష్ణు సహస్రనామ పారాయణం ప్రారంభం

**-శ్రావణ ఏకాదశి సందర్భంగా 24 గంటల పాటు భక్తి శ్రద్ధలతో పారాయణం**



**మన్యంకొండ, ఆగస్టు 23 మహాప్రభ**
మహాప్రభ మహబూబ్‌నగర్ జిల్లా మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి సన్నిధిలో శ్రావణ మాస ఏకాదశిని పురస్కరించుకుని పూర్వం నుంచి కొనసాగుతున్న అఖండ విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమం ఈ ఏడాది కూడా భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. స్వామివారి ఆలయ ప్రాంగణంలో ఈ పవిత్ర పారాయణం 24 గంటల పాటు నిరంతరాయంగా కొనసాగనుంది. శ్రావణ మాస ఏకాదశి పర్వదినాన శ్రీమన్నారాయణుని నామస్మరణతో మన్యంకొండ ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వేద మంత్రోచ్చారణలు, విష్ణు సహస్రనామ పారాయణంతో ఆలయ పరిసరాలు భక్తి పరిమళాలను వెదజల్లాయి. స్వామివారి నామస్మరణతో భక్తులు ఆధ్యాత్మిక అనుభూతిని పొందుతూ కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త అలహరి మధుసూదన్ కుమార్, ఈఓ శ్రీనివాస రాజు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అఖండ విష్ణు సహస్రనామ పారాయణం విజయవంతంగా కొనసాగేందుకు ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది అవసరమైన ఏర్పాట్లు చేశారు. పూర్వీకుల కాలం నుంచి కొనసాగుతున్న ఈ పవిత్ర పారాయణ సంప్రదాయాన్ని ప్రతి సంవత్సరం శ్రావణ ఏకాదశి సందర్భంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఆలయ వర్గాలు తెలిపారు. విష్ణు సహస్రనామ పారాయణం ద్వారా స్వామివారి అనుగ్రహం, లోకక్షేమం, సర్వజన సౌఖ్యం కలగాలని భక్తులు ప్రార్థించారు.
అఖండ పారాయణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి కృపకు పాత్రులు కావాలని దేవస్థానం అధికారులు, అర్చకులు కోరారు. స్వామివారి నామస్మరణతో మన్యంకొండ కొండంతా ఆధ్యాత్మిక వైభవంతో మార్మోగింది.

# గేదెను ఢీకొన్న బైక్..

**-యువకుడు మృతి, మరో యువకుడు వెంటిలేటర్ పై**

**-తండ్రి లేని కుటుంబానికి అండగా నిలవండి.. మహేష్ ప్రాణాలను కాపాడండి**



**రామాయంపేట, ఆగస్టు 23 మహాప్రభ**
కొడిపల్లి మండలం అంతారం గేట్ సమీపంలో జాతీయ రహదారిపై ఈ నెల 20న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఒక కుటుంబంలో తీరని విషాదం నింపింది. కొల్చారం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన ఆకుల దుర్గాప్రసాద్ (18) అక్కడికక్కడే మృతి చెందగా, రామాయంపేట మండలం కాట్రియాల గ్రామానికి చెందిన అవుసుల మహేష్ (18) తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. నర్సాపూర్ నుండి మెదక్ వైపు బైక్ పై వెళ్తుండగా రోడ్డుపైకి వచ్చిన గేదెను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన మహేష్ ప్రస్తుతం కొంపల్లిలోని జీవన స్పెషాలిటీ హాస్పిటల్ లో వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్నాడు.

**అత్యవసర బ్రెయిన్ సర్జరీ.. లక్షల్లో ఖర్చు**

మహేష్ కు తలకు తీవ్ర గాయాలు కావడంతో అత్యవసర మెదడు శస్త్రచికిత్స (బ్రెయిన్ సర్జరీ) చేయాలని వైద్యులు సూచించారు. దీనికి లక్షల్లో ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. మహేష్ ITI చదువుతున్న 18 ఏళ్ల యువకుడు. అతని తండ్రి రవి ఇప్పటికే మృతి చెందగా, తల్లి భాగ్య ఒక్కరే కుటుంబానికి ఆధారంగా ఉన్నారు.

**"నా కొడుకును కాపాడండి" – తల్లి వేడుకోలు**

"నా కుమారుడి ప్రాణాలను కాపాడేందుకు దాతలు ముందుకు రావాలి. చికిత్స ఖర్చులు భరించే స్థోమత మాకు లేదు" అంటూ తల్లి భాగ్య కన్నీరుమున్నీరవుతూ వేడుకుంటున్నారు.

**సహాయం చేయదలచిన వారు:**
PhonePe: 9703670596
పేరు: Avusula Balachandram
PhonePe: 9866417744
**పేరు:** అవుసుల భూషణం
మీ చిన్న సహాయం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుంది. మానవతా దృక్పథంతో స్పందించి దాతలు, యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులు సహాయం చేయాలని కోరుతున్నాము.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ సీజ్

**-- ఇద్దరిపై కేసు నమోదు**





**తూప్రాన్ ఆగస్టు 23(మహాప్రభ)**
గడిచిన రాత్రి వెంకటాపూర్ శివారు ప్రాంతం నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్నారనే సమాచారం మేరకు తూప్రాన్ పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వెళ్తున్న ఒక టిప్పర్‌ను తనిఖీ చేయగా, అందులో మట్టి ఉన్నట్లు గుర్తించారు. మట్టి తరలింపుకు సంబంధించి ఎలాంటి అనుమతి పత్రాలు, రవాణా పత్రాలు లేకపోవడంతో టిప్పర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి టిప్పర్ డ్రైవర్ అనిల్ మరియు యజమాని శ్రీనివాస్ గౌడ్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అక్రమంగా మట్టి, ఇసుక తదితర మైనర్ మినరల్స్‌ను తరలించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ గంగరాజు తెలిపారు.

# బిజినెస్

## సామాన్యులకు బిగ్ షాక్.. నిత్యావసరాల ధరలకు రెక్కలు



మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం మరింత పెరుగుతోంది. బియ్యం, పంచదార, వంట నూనె, పప్పులు, ఉల్లిపాయలు తదితర వస్తువుల ధరలు భారీగా పెరగడంతో కుటుంబ బడ్జెట్‌లు తారుమారవుతున్నాయని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బియ్యం ధర కిలోకు రూ.10 మేర పెరగగా, పంచదార కిలో రూ.64కు చేరినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. వంట నూనె లీటర్ ధర రూ.180కు చేరడంతో మధ్యతరగతి, పేద కుటుంబాలపై అదనపు భారం పడుతోంది. మరోవైపు ఉల్లిపాయల ధర కిలోకు రూ.70కు చేరడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. పప్పులు, ఇతర నిత్యావసర సరుకుల ధరలు కూడా పెరుగుతున్నాయని చెబుతున్నారు. ధరల పెరుగుదలకు ఎల్‌నినో ప్రభావాన్ని కారణంగా చూపుతూ కొందరు వ్యాపారులు సరుకులను నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో మార్కెట్‌లో సరఫరా తగ్గి ధరలు మరింత పెరుగుతున్నాయని వినియోగదారులు అంటున్నారు. నిత్యావసర సరుకుల ధరలను అదుపులోకి తీసుకురావడంతో పాటు అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే పెరుగుతున్న జీవన వ్యయాలతో ఇబ్బందులు పడుతున్న సామాన్యులకు నిత్యావసరాల ధరల పెరుగుదల మరింత భారంగా మారుతోంది. ప్రభుత్వం మార్కెట్‌పై నిఘా పెంచి, ధరల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బంగారం, వెండి ధరలకు మరింత రెక్కలు



పసిడి ధరలు ఇటీవల కాలంలో భారీగా పెరుగుతున్నాయి. వెండి ధరలు సైతం అదే స్థాయిలో దూసుకెళ్తుండటం వినియోగదారులను ఆందోళనకు గురిచేస్తోంది. అయితే రానున్న నెలల్లో బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశముందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం బంగారం ధరలు మరో 30 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. ఇక వెండి ధరలు ప్రస్తుత స్థాయితో పోలిస్తే లిలిరెట్టింపు అయ్యే అవకాశముందనిలిలి అంచనాలు వెలువడుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొంటున్న ధరల హెచ్చుతగ్గులు, డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తగ్గడం, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న ఆర్థిక నిర్ణయాలు వంటి అంశాలు విలువైన లోహాల ధరలపై ప్రభావం చూపుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి పెరుగుతున్న సమయంలో పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడిగా బంగారం, వెండి వైపు మొగ్గుచూపుతున్నారు. దీంతో వీటికి డిమాండ్ పెరిగి ధరలు కూడా పైపైకి కదులుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఇక ఈ వారం మార్కెట్లోనూ బంగారం, వెండి ధరలు గణనీయంగా పెరిగాయి. బంగారం ధర సుమారు లిలి5 శాతంలిలి, వెండి ధర లిలి6 శాతంలిలి మేర పెరిగినట్లు మార్కెట్ గణాంకాలు సూచిస్తున్నాయి. అంతర్జాతీయ పరిస్థితులు, పెట్టుబడిదారుల డిమాండ్, కరెన్సీ మార్పులు వంటి అంశాలపై ఆధారపడి రానున్న రోజుల్లో ధరల్లో మరిన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. బంగారం, వెండి కొనుగోలు చేయాలనుకునే వారు ప్రస్తుత పరిస్థితులను నిశితంగా గమనించాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. అయితే భవిష్యత్ ధరలపై అంచనాలు మారే అవకాశం ఉన్నందున పెట్టుబడిదారులు మార్కెట్ పరిస్థితులను పరిశీలించి నిర్ణయం తీసుకోవడం మంచిదని చెబుతున్నారు.

## భారత్‌లో గోల్డ్ లోన్లకు పెరుగుతున్న డిమాండ్.. ఇండియన్ బ్యాంక్ ప్రత్యేక దృష్టి

బంగారం ధరలు పెరుగుతుండటంతో దేశంలో గోల్డ్ లోన్లకు డిమాండ్ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ ఇండియన్ బ్యాంక్ గోల్డ్ లోన్ విభాగంపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుతం రూ.1.25 లక్షల కోట్లుగా ఉన్న తమ గోల్డ్ లోన్ పోర్ట్‌ఫోలియో ఈ ఆర్థిక సంవత్సరంలో 20 శాతం వృద్ధితో రూ.1.5 లక్షల కోట్లను దాటుతుందని బ్యాంక్ ఎండీ, సీఈఓ బినోద్ కుమార్ తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో ఈ విభాగం 30 శాతం వృద్ధి సాధించింది. వ్యక్తిగత అవసరాలతో పాటు చిన్న వ్యాపారాలు, స్వయం ఉపాధి, ఇతర ఆర్థిక అవసరాలకు గోల్డ్ లోన్లు ఉపయోగపడుతున్నాయని ఆయన చెప్పారు. బంగారం ధరలు పెరగడం కూడా రుణ విలువ పెరగడానికి కారణమవుతోందని వివరించారు.



# స్పోర్ట్స్

## వరుసగా రెండో మ్యాచ్‌లోనూ పడిక్కల్ సెంచరీ..

- ఏడేళ్ల తర్వాత అరుదైన రికార్డు..!
- శ్రీలంక పర్యటనలో పడిక్కల్ రెండో సెంచరీ
- కొలంబో టెస్టులోనూ శతక్కొట్టిన బ్యాటర్
- భారీ స్కోరు దిశగా అడుగులేస్తున్న భారత్



శ్రీలంక పర్యటనలో భారత యంగ్ సెన్సేషన్ దేవదత్ పడిక్కల్ తన అద్భుత ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. వరుసగా రెండో టెస్ట్ సెంచరీతో చెలరేగిపోయాడు. కొలంబో వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడిన పడిక్కల్, మైదానంలో నలువైపులా క్లాసికల్ షాట్లతో లంక బౌలర్లకు చుక్కలు చూపించాడు. గాలే వేదికగా జరిగిన తొలి టెస్టులో సెంచరీ సాధించి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించిన పడిక్కల్, ఇప్పుడు కొలంబో వేదికగా జరిగిన రెండో టెస్టులోనూ శతకంతో కదం తొక్కాడు. ఈ మ్యాచులో టాస్ గెలిచిన భారత్.. తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. కేఎల్ రాహుల్ ఔట్ అయ్యాక క్రీజులోకి వచ్చిన పడిక్కల్.. లంక బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. ఆచీతూచీ ఆడుతూనే.. వీలు చిక్కినప్పుడల్లా బంతిని బౌండరీకి తరలించాడు. ఈ క్రమంలోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత వేగంగా ఆడేందుకు ప్రయత్నించిన పడిక్కల్.. 193 బంతుల్లో 117 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతడు 12 ఫోర్లు కొట్టాడు. కాగా టెస్టుల్లో ఎంతో కీలకమైన మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి వరుసగా రెండు ఇన్నింగ్స్‌లలోనూ సెంచరీలు సాధించడంతో పడిక్కల్ టీమిండియా టెస్ట్ జట్టులో తన స్థానాన్ని దాదాపు ఖాయం చేసుకున్నట్లే కనిపిస్తోంది. రాహుల్ ద్రవిడ్, ఛతేశ్వర్ పూజారా వంటి దిగ్గజాలు ఏలిన నంబర్–3 పొజిషన్‌లో ప్రస్తుతం పడిక్కల్ చూపిస్తున్న నిలకడ యాజమాన్యానికి కొండంత భరోసానిస్తోంది. ఇక పడిక్కల్ సెంచరీతో ఒక అరుదైన రికార్డు సాధించాడు. విదేశీ పర్యటనల్లో ఏడేళ్ల తర్వాత భారత్ తరఫున నంబర్–3 స్థానంలో వరుసగా రెండు టెస్టుల్లో సెంచరీలు బాదిన బ్యాటర్‌గా నిలిచాడు. 2018/19 బార్డర్–గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా గడ్డపై పూజారా మెల్‌బోర్న్ వేదికగా (106), ఆ తర్వాత సిడ్నీలో (193) వరుసగా సెంచరీలు సాధించాడు. మళ్లీ ఇన్నాళ్ల తర్వాత పడిక్కల్ ఆ అరుదైన ఘనతను పునరావృతం చేశాడు. పడిక్కల్ రాణించడంతో రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ భారీ స్కోరు దిశగా అడుగులు వేస్తోంది.

## కొలంబో టెస్టులో మైదానంలో గొడవ..

**జైస్వాల్ వికెట్ తీసి ఫెర్నాండో రెచ్చగొట్టే సెలబ్రేషన్స్**

**బౌలర్ వైపు దూసుకెళ్లిన భారత బ్యాటర్**



భారత్, శ్రీలంక మధ్య కొలంబోలోని ఎస్ఎస్‌సీ మైదానంలో ప్రారంభమైన రెండో టెస్టు తొలి రోజే మైదానంలో ఆటగాళ్ల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. టాస్ గెలిచి తొలి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియాకు ఓపెనర్ యశస్వి జైస్వాల్ దూకుడుగా ఆడి, శుభారంభం అందించాడు. మైదానంలో నలువైపులా షాట్లు కొడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. 53 బంతుల్లో 45 పరుగులు చేసి ప్రమాదకరంగా మారుతున్న జైస్వాల్‌ను లంక పేసర్ అసింత ఫెర్నాండో ఔట్ చేసిన తర్వాత మైదానంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇన్నింగ్స్ 17వ ఓవర్ వేసిన అసింత ఫెర్నాండో ఓవర్‌లో జైస్వాల్ వరుసగా మూడు ఫోర్లు బాదాడు. అయితే ఆ ఓవర్ చివరి బంతికి (16.6) ఇన్ స్వింగర్ డెలివరీతో జైస్వాల్‌ను బౌల్డ్ చేసిన ఫెర్నాండో, ఆవేశంతో మైదానంలో సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. వికెట్ పడగొట్టిన ఆనందంలో జైస్వాల్ ముందుకు వచ్చి నోటికి పనిచెప్తూ అనుచితంగా ప్రవర్తించాడు. తొలుత డ్రెస్సింగ్ రూమ్ వైపు నడిచిన జైస్వాల్, ఫెర్నాండో మాటలకు చిర్రెత్తుకొచ్చి వెనక్కి తిరిగాడు. వెనక్కి తిరిగిన జైస్వాల్ నేరుగా ఫెర్నాండో వైపు దూసుకెళ్లాడు. ఇద్దరూ ఒకరికొకరు అత్యంత సమీపంగా వచ్చి, తీవ్రంగా వాగ్వాదానికి దిగారు. పరిస్థితి చేయిదాటేలా కనిపించడంతో శ్రీలంక కెప్టెన్ ధనంజయ డిసిల్వా వెంటనే రంగంలోకి దిగి జైస్వాల్‌ను పక్కకు తీసుకెళ్లాడు. బౌలర్ ఫెర్నాండోను కూడా వెనక్కి పంపడంతో వివాదం ముగిసింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా ఈ సిరీస్‌లో భాగంగా గాలే టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. దీంతో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. ఈ టెస్టులోనూ టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగి ఆధిపత్యం కొనసాగిస్తోంది.

## రెండో టెస్టులో ఆస్ట్రేలియా గ్రాండ్ విక్టరీ

**బంగ్లాపై ఇన్నింగ్స్ 51 పరుగుల విజయం**

**తొలి టెస్ట్ ఓటమికి ప్రతీకారం తీర్చుకున్న ఆసీస్**



ఆస్ట్రేలియా పర్యటనలో తొలి టెస్టును గెలిచి సంచలనం సృష్టించిన బంగ్లాదేశ్‌కు రెండో టెస్టులో కంగారూ జట్టు గట్టి షాక్ ఇచ్చింది. మ్యాకే వేదికగా జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా ఆల్‌రౌండ్ ప్రదర్శనతో విజృంభించి ఇన్నింగ్స్ 51 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో తొలి మ్యాచ్ ఓటమికి ప్రతీకారం తీర్చుకోవడమే కాకుండా, రెండు టెస్టుల సిరీస్‌ను 1-1తో సమం చేసి తమ పరువు నిలబెట్టుకుంది ఆస్ట్రేలియా. టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియా బౌలర్లు మ్యాచ్ ఆరంభం నుంచే బంగ్లాపై విరుచుకుపడ్డారు. స్టార్ స్పీడ్‌స్టర్ మిచెల్ స్టార్క్ సంచలన బౌలింగ్‌తో బంగ్లాదేశ్ బ్యాటింగ్ ఆర్డర్ వెన్ను విరిచాడు. ఆసీస్ బౌలర్ల ధాటికి తాళలేక బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 64 పరుగులకే కుప్పకూలింది. మొదటి రోజు ఆటలోనే ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే పరిమితం చేయడంతో ఆస్ట్రేలియా మ్యాచ్‌పై సంపూర్ణ ఆధిపత్యాన్ని సాధించింది. అనంతరం తమ తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా, బంగ్లా బౌలర్ షోరిఫుల్ ఇస్లామ్ ధాటికి కొన్ని వికెట్లు కోల్పోయినప్పటికీ 210 పరుగులు సాధించింది. దీంతో 146 పరుగుల విలువైన తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సంపాదించింది. ఆసీస్ బ్యాటింగ్‌లో కామెరూన్ గ్రీన్ కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును గౌరవప్రదమైన స్కోరుకు చేర్చాడు. గ్రీన్ 67 పరుగులు చేశాడు. చివర్లో నాథన్ లైయాన్ 32 పరుగులు చేసి.. జట్టు స్కోరును 200 మార్కు దాటించాడు. 146 పరుగుల భారీ వెనుకంజతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాదేశ్‌కు ఆస్ట్రేలియన్ బౌలర్లు మళ్లీ చుక్కలు చూపించారు. ఈసారి కూడా క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ఒత్తిడి పెంచడంతో బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 95 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 51 పరుగుల భారీ విజయంతో రివేంజ్ తీర్చుకుని సిరీస్‌ను ముగించింది. మిచెల్ స్టార్క్ రెండో ఇన్నింగ్స్‌లోనూ నాలుగు వికెట్లు తీశాడు. మొత్తంగా ఈ టెస్టులో పది వికెట్లు పడగొట్టాడు. ఈ టెస్టు మ్యాచ్ కేవలం రెండు రోజుల వ్యవధిలో ముగిసిపోవడం గమనార్హం

